మేడ్చల్ అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది

- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- 27 గ్రామ పంచాయతీలకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ పురస్కారం
- సర్పంచ్‌లు, కార్యదర్శులకు పురస్కారాల అందజేత
- పాల్గొన్న ప్రభుత్వ విప్ రాజు, కలెక్టర్ అమయ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి



సభలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, చిత్రంలో ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, కలెక్టర్ అమయ్‌కుమార్ తదితరులు

సాక్షి,మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తోందని, ఇందులో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలకు ఎంపికైన 27 గ్రామ పంచాయతీలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కలెక్టర్ అమయ్‌కుమార్‌లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు అవార్డులు అందజేయడంతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా తొమ్మిది విభాగాల్లో అభివృద్ధిలో ముందున్న గ్రామ పంచాయతీలు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి చరిత్ర సృష్టించారన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రతి గ్రామానికి పల్లె ప్రగతిలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, తడి, పొడి చెత్త వేరు చేయడం, మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం, ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకర్, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలను 27 గ్రామాలు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని, ఇదే స్ఫూర్తితో అభివృద్ధి పథంలో మరింతగా పయనించేందుకు అందరూ సహకరించాలన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్.., కేసీఆర్ కిట్ పథకాలు అందించడంతో పాటు సీఎంఆర్‌ఎఫ్‌తో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జడ్పీ సీఈఓ దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డుసభ్యులు, డీపీఎల్‌ఓ, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పురస్కారాలు అందుకున్న సర్పంచ్‌లు, కార్యదర్శులతో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ రాజు తదితరులు



కీసర: అవార్డు అందుకుంటున్న గోధుమకుంట గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, కార్యదర్శి బి.సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపీటీసీ కిరణ్‌జ్యోతి ప్రవీణ్ తదితరులు



ఘట్‌కేసర్: అవార్డులతో కొర్రెముల్, ఘనాపూర్, అవుషాపూర్, వెంకటాపూర్, కాచవానిసింగారం పంచాయతీల సర్పంచులు గీత, కావేరి, గోపాల్‌రెడ్డి,వెంకటేశ్ గౌడ్, వెంకట్‌రెడ్డి, కార్యదర్శులు లింగారెడ్డి, గౌతమి, కవిత, వేణుగోపాల్‌రెడ్డి



మేడ్చల్: అవార్డు అందుకుంటున్న శ్రీరంగవరంగ్రామ సర్పంచ్ విజయానందరెడ్డి, జెడ్పీటీసీ శైలజరెడ్డి, ఎంపీఈఓ రజిత రాజమల్లారెడ్డి, ఎంపీటీసీ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

ఏప్రిల్ 6న హనుమాన్ జయంతి శోభాయాత్ర

కుత్బుల్లాపూర్: హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 6వ తేదీన హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఉప్పల రాజు, బ్రహ్మ నరేష్, సంతోష్ బాబు, రవి కిరణ్‌చారి, శ్యామ్‌కరణ్ తెలిపారు. జగద్గిరిగుట్ట నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్రకు హిందూ వాహిని ప్రతినిధులతో పాటు స్థానిక నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. హనుమాన్ జయంతి ఉత్సవంలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

చెత్తాచెదారం తొలగింపు

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్‌లో ఉన్న మసీదుల వద్ద చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు పారిశుద్ధ్య సిబ్బందిని అక్కడకు పంపించి చెత్తాచెదారం, వ్యర్థాలు తొలగింపజేశారు.

మహిళా భవన్ ఏర్పాటు చేయాలని వినతి

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని ఆర్‌జీకే సముదాయంలో మహిళా భవన్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు స్థానికులు మంగళవారం కార్పొరేటర్ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన వీలైనంత త్వరగా మహిళా భవన్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీకే బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గంగా సంతోష్‌కుమార్, శ్రీనావాస్, సరస్వతి, సాయిలక్ష్మి, షబానా, సబితతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ స్పందన

దుండిగల్: పోషణ పక్వాడ్ అభిమాన్‌లో భాగంగా మంగళవారం దూలపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్పందన ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. వాటి పోషక విలువలను వివరిస్తూ నిత్య జీవితంలో వాటి వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గండిమైసమ్మలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన న్యూట్రీషన్ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ సాయిబాబా, అంగన్‌వాడీ టీచర్ మీనాదేవి పోషకాహారంపై అవగాహన కల్పించారు.

పైపులైన్‌కు మరమ్మతులు



ఐడీపీఎల్ చౌరస్తాలో మరమ్మతులను పరిశీలిస్తున్న జీఎం శ్రీధర్‌రెడ్డి

చింతల్: షాపూర్‌నగర్, జగద్గిరిగుట్టల నుంచి వచ్చే గోదావరి జలాల పైపులైన్ మరమ్మతులను మంగళవారం కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ఐడీపీఎల్ చౌరస్తాలో ప్రధాన రోడ్డులో ఉన్న ఈ పైపులైన్‌కు ఇటీవల లీకేజీ ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీఎం శ్రీధర్‌రెడ్డి తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారుల ఆదేశించడంతో మంగళవారం మరమ్మతులను ప్రారంభించారు. బాలానగర్ జీడిమెట్ల జయగిరి గుట్టకు వెళ్లే ప్రధాన నాలా కావడంతో మరమ్మతుల్లో నాణ్యత పాటించాలన్నారు.

'ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది'



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి సమస్యలను విన్నవిస్తున్న ప్రజలు

దుండిగల్: ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని శాసన మండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు మంగళవారం ఎమ్మెల్సీని కలిసి తమ బస్తీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

◆ జగద్గిరిగుట్టకు చెందిన బాలు అనే వ్యక్తికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ నాలా పనుల్లో వేగం పెంచాలి



సుభాష్‌నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని మంగళవారం సుభాష్‌నగర్ ఫేజ్–1, భాగ్యలక్ష్మి కాలనీలో ఎమ్మెల్యే ప్రగతియాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సుభాష్‌నగర్‌లో రూ.8.70 కోట్లు, భాగ్యలక్ష్మి కాలనీలో రూ.4.50 కోట్లతో పూర్తి చేసిన సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీ లైన్ పనులను ప్రారంభించారు.

◆ భాగ్యలక్ష్మికాలనీలో మిగిలి ఉన్న ఇంటర్నల్ సీసీ రోడ్లు పూర్తి చేయాలని, ఓపెన్ నాలా పనుల్లో వేగంగా పెంచాలని ఎమ్మెల్యేను స్థానికులు కోరారు. వాటిని వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్‌నాయక్, డీజీఎం రాజేష్, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మన్నె రాజు, కుంటి మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

◆ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జీహెచ్‌ఎంసీ– రంగారెడ్డి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ×శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణమహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరంగం గోపి కృష్ణమాచార్యులు, సుబ్రహ్మణ్య శర్మ, రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ్ శర్మ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ చార్యులు, గ్రంథాలయ చైర్మన్ అయాచితం శ్రీధర్ శర్మ, అయాచితం నటేశ్వరశర్మ, మన తెలంగాణ చీఫ్ ఎడిటర్ రామ్మోహన్ శర్మ, తాందూరి నరేంద్ర చార్యులు, మారుతి సత్యనారాయణ శర్మ, రామలింగేశ్వర శర్మ, గ్రేటర్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తులసీశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి ఎద్దడిని నివారించడంలో అధికారులు విఫలం'

నిజాంపేట్: తాగునీటి ఎద్దడిని పరిష్కరించడంలో జలమండలి అధికారులు విఫలమయ్యారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ విమర్శించారు. ఇందిరమ్మ కాలనీ, రాజీవ్‌గాంధీనగర్‌లలో 15 రోజులుగా నీటి ఎద్దడితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో బీజేపీ నాయకులు పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... నిజాంపేట్ కార్పొరేషన్‌కు 44 ఎంఎల్ తాగునీరు అవసరం ఉండగా కేవలం 26 ఎంఎల్ నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారని అన్నారు. బస్తీలకు అరకొరగా నీటి సరఫరా చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వారానికి ఒకసారి నీటి సరఫరా చేస్తే ప్రజలు ఎలా జీవిస్తారని... పూర్తిస్థాయిలో తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని... లేకుంటే ప్రజలతో కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి భిక్షపతియాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కాశి, సీనియర్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శేషారావు, మాధవరావు, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మకాలనీలో తాగునీటి సమస్యను తెలుసుకుంటున్న బీజేపీ నాయకులు

జగద్గిరిగుట్టలో బస్ డిపోను ఏర్పాటు చేయాలి


జగద్గిరిగుట్ట: మోసపూరిత హామీలతో రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే వివేకానంద్‌ను వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట బస్టాండ్‌లో పర్యటించిన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... 2014, 2018 ఎన్నికల్లో జగద్గిరిగుట్టలో బస్సు డిపో ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు చేసి నేటికీ నేరవేర్చలేదన్నారు. ప్రగతియాత్ర పేరుతో ఎమ్మెల్యే షో చేస్తూ మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. జగద్గిరగుట్ట బస్సు డిపోను ఏర్పాటు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

◆ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానిక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్‌లో కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు జేకే శేఖర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, ఇన్‌చార్జ్ మోతె శ్రీనివాస్, నాయకులు మేకల సురేష్‌రెడ్డి, అర్కల సుధా, వసుంధర, అరుణ్‌కుమార్, అరుణా రెడ్డి, పరశురామ్, పడాల సత్యనారాయణ, సిద్దిరాం రెడ్డి, మల్లారెడ్డి, రాజమణి, హనుమాన్ చారి, సాంబయ్య, మణిగౌడ్, గండి రాజుయాదవ్, గీత, రమేష్ యాదవ్, మాధవులు, భాస్కర్, నాగరాజు, ముప్పిడి రవి, హేమలత, రాజేశ్వర్‌రావు, స్వప్న, రాకేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్, బీజేపీ నాయకులు

జీవో నం.58, 59లపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సంజీవరావు

రంగారెడ్డినగర్: జీవో 59 కింద దరఖాస్తు చేసుకున్న వారిందరికి రిజిస్ట్రేషన్ చేస్తామని కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సంజీవరావు అన్నారు. మంగళవారం గాంధీనగర్ కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో జీవో నం.58, 59లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూ విలువ ప్రకారం నిర్ణయించిన ధరను 59 జీవో దరఖాస్తుదారులు చెల్లించాలన్నారు. ఎవరికైనా డిమాండ్ నోటీసుల్లో పెద్ద మొత్తంలో చెల్లించాలని వస్తే తహసీల్దార్ కార్యాలయంలో వ్యక్తిగతంగా వినతి పత్రం అందజేస్తే సరిచేస్తామని తెలిపారు. అదే విధంగా జీవో నం.58 కింద దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే ఇళ్ల పట్టాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు జల్దా లక్ష్మీనాథ్, సంక్షేమ సంఘం నాయకులు ఎల్లయ్య, సలీం, బిర్జుసింగ్, నర్సింగ్‌రావు, సత్యానారాయణ, శ్రీనివాస్, తిమ్మయ్య, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

కుత్బుల్లాపూర్: జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్‌టీఎస్‌ఓ ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఐఎన్‌టీఎస్‌ఓ 150 ల్యాప్‌టాప్‌లను బహుమతిగా ప్రకటించగా అందులో శ్రీచైతన్య విద్యార్థులు 96, 750 ట్యాబ్‌లకు గాను 462 ట్యాబ్‌లను కైవసం చేసుకున్నారు. 3 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షలో టాప్ 5 ర్యాంకుల్లో 58 శాతం ర్యాంకులు సాధించారని స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. హైదరాబాద్‌లో 13 మంది ల్యాప్‌టాప్‌లు, 47 మంది ట్యాబ్‌లు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు శివరామకృష్ణ, సతీష్, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న శ్రీచైతన్య విద్యార్థులు

కుత్బుల్లాపూర్: కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యతను వివరిస్తూ కొంపల్లి శ్రీచైతన్య స్కూల్‌లో మంగళవారం ఫ్యామిలీ గ్లోరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. తల్లిదండ్రుల పట్ల పిల్లలు ప్రేమానురాగాలతో వ్యవహరించాలన్నారు. వారి ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని కొంపల్లి శాఖ ఏజీఎం జీవీ రమణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో.ఆర్డినేటర్ సీతారాం, జోనల్ డీన్ జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లావణ్య, డీన్ శ్రీకాంత్‌రెడ్డి, సివిల్స్ ఇన్‌చార్జ్ సుభాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి శ్రీసాయినగర్‌లో మంగళవారం రేణుకాఎల్లమ్మ దేవి, జమదగ్ని స్వామివార్ల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి కృపతో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతోంది'



జనచైతన్య యాత్రకు స్వాగతం పలికేందుకు ర్యాలీగా వెళ్తున్న సీపీఎం నాయకులు

కుత్బుల్లాపూర్: కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ... పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకరంగా సీపీఎం పోరాడుతుందని కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సీపీఐ జాతీయ కమిటీ ఆదేశానుసారం కొనసాగుతున్న జనచైతన్య యాత్రకు ఘట్‌కేసర్‌లో స్వాగతం పలికేందుకు మంగళవారం షాపూర్‌నగర్ నుంచి బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, సీనియర్ నాయకుడు సలీం మాట్లాడారు. వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.1150 కు చేరుకుందన్నారు. ధరల పెరుగుదలతో కార్పొరేట్ సంస్థలు వేలాది కోట్ల రూపాయలను వెనకేసుకుంటున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ బీజేపీ ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతోందని విమర్శించారు. ప్రతి కుటుంబ ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న ప్రధాని మోసం చేశారన్నారు. నిత్యావసరాలపై జీఎస్టీని విధించి సామాన్య ప్రజలపై మరింత భారాన్ని మోపుతోందన్నారు. దేశంలో హిందూ భావజాలాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపించారు. మతాల మధ్య యుద్ధవాతారణం నెలకొందన్నారు. బీజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఎం అలుపెరుగని పోరాటాలు సాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, దేవదానం, కనకయ్య, జాకీర్, ఆరిఫ్, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతా

ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి విజయకుమారిని సత్కరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు

కుత్బుల్లాపూర్: తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం మేడ్చల్ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం సుచిత్రలోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని, జాతీయ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ అవార్డును పొందిన మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారిని ఘనంగా సత్కరించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రైవేట్ పాఠశాలల వాణిని వినిపించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

◆ డీఈఓ విజయకుమారి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో బడ్జెట్ పాఠశాలల సేవలను తాను ఎప్పుడూ గుర్తిస్తానన్నారు. సమస్యలను కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలో పాఠశాలల నిర్వాహకులు ఎలాంటి సమస్యలనైనా తనను నేరుగా సంప్రదించి పరిష్కరించుకోవచ్చనని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సూచనలను తప్పకుండా పాటించాలని ఆమె యాజమాన్యాలను కోరారు.

◆ ఈ సందర్భంగా యూడైస్, చైల్డ్ ఇన్ఫోలపై హెచ్‌ఎంలు మురళీ కృష్ణ, రవీందర్‌రాజు అవగాహన కల్పించారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి సోమశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ట్రస్మా రాష్ట్ర నాయకులు ఎస్‌ఎన్‌రెడ్డి, చింతల రాంచందర్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హన్మంతరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్ బడ్జెట్ రూ.114.09 కోట్లు

- 2023–24 వార్షిక బడ్జెట్‌కు ఆమోదం
- సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నిజాంపేట్: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించే దిశగా పని చేస్తున్నామని నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ కార్పొరేషన్ 17వ సర్వసభ్య సమావేశం నిర్వహించడంతో పాటు 2023–24 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

◆ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2023–2024 బడ్జెట్ అంచనా రూ.114.09 కోట్లు ఉంది. దానిలో భాగంగా గ్రీన్ బడ్జెట్‌కు రూ.9.2 కోట్లు, మురికివాడలు, మైనార్టీలు నివసించే ప్రాంతాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.37 కోట్లు కేటాయించారు.

◆ అనంతరం నాలా నిర్మాణ పనులు, రోడ్లు, డ్రైనేజీ పనులపై సమీక్ష నిర్వహించారు. బస్తీ దవాఖానా, ఓపెన్ జిమ్స్, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామలు, శానిటేషన్, వేసవి కాలం దృష్ట్యా మంజీర నీటి సరఫరా పెంచడం, ఫాగింగ్, పట్టణ అభివృద్ధి పనులు వంటి పలు కీలక ప్రధాన అంశాలపై కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు.

◆ అనంతరం జాతీయ పోషణాపక్షం సందర్భంగా ప్రతి ఇంటికి సరైన పోషణ, పోషకాహారం, తాగునీరు, పరిశుభ్రతలపై సమాచారం ఇస్తూ అంగన్‌వాడీ టీచర్స్‌తో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు, బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇంజినీరింగ్, శానిటేషన్, వాటర్ వర్క్స్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



నిజాంపేట్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, మేయర్ నీలారెడ్డి